



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
15-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 194

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# వైసీపీ నేత అనుచరుడికి బిజెపిలో కీలక పదవి!

తెలంగాణ అధికార ప్రతినిధిగా క్యాసినో కింగ్


చీకోటి ప్రవీణ్ కు కమలం కార్యవర్గంలో స్థానం

నిజంగా పనిచేసే వారికి మొండి చేయి

బిజెపిలో కొత్త చర్చ

**ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడికి బిజెపిలో సముచిత స్థానం లభించింది. అయితే అది ఏపీలో కాదు. తెలంగాణలో ఆయన అనుచరుడిగా గుర్తింపు ఉన్న చీకోటి ప్రవీణ్ కు బిజెపి అధికార ప్రతినిధిగా పదవి దక్కింది. క్యాసినో కింగ్ గా గుర్తింపు తెచ్చుకొని వందల కోట్లను ఆర్జించారని కేసులు ఎదుర్కొంటున్నారు చీకోటి ప్రవీణ్. బిజెపి ఆయనకు కీలక పదవిని అప్పగించింది. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు నూతన పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించారు. నియామకాల కు సంబంధించిన జాబితాను విడుదల చేశారు. అందులో చికోటి ప్రవీణ్ కు అవకాశం దక్కడం విశేషం.

2లో



# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమం

ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి రాక

భారత రాజ్యాంగం వల్లే ఇది సాధ్యం


ఢిల్లీలో జరిగిన షీ స్పార్క్ 2026 ' కార్యక్రమంలో సీతక్క



బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్ 2026 ' కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) శనివారం పాల్గొని ప్రసంగించారు.

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఓ జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ ఐఐటీలో జరిగిన కార్యక్రమంలో తన జీవితం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన పలు ప్రశ్నలకు తన అభిప్రాయాల ను వ్యక్తపరిచారు. ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా

2లో



# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్!

## త్వరలో ఆకర్ష్ 2.0 చేపట్టనున్న కాంగ్రెస్?

బీఆర్ఎస్ నుంచి మరింత మంది ఎమ్మెల్యేలను

చేర్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు

గతంలో చేరిన 10 మందిపై అనర్హత వేటు పడకుండా

కాపాడగలిగామని చెప్పి ఒప్పించే ప్రయత్నం

బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయడమే లక్ష్యం?

**ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఆపరేషన్ 2.0 పేరుతో మరింత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో

2లో

# తెలంగాణలో పోలీస్ మెగా నోటిఫికేషన్!

## ఎస్సై ల నుంచి కానిస్టేబుల్స్ దాకా అన్ని విభాగాల్లో

## 17,992 పోస్టుల భర్తీకి సన్నాహాలు

ప్రభుత్వానికి వెళ్ళిన ప్రతిపాదనలు

వచ్చిన అనుమతి వచ్చిన వెంటనే నోటిఫికేషన్లు

**ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. భారీ నోటిఫికేషన్ ప్రకటనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడింది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. పోలీస్ యూనిఫామ్ వేసుకోవాలన్న లక్ష్యం ఉన్న యువతకు ఇది మంచి అవకాశం. అతి త్వరలో మెగా నోటిఫికేషన్ లభించే అవకాశం ఉంది. పోలీస్ శాఖలో ఏటా ఖాళీ అవుతున్న పోస్టుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అందుకే ఈసారి భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు

సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం

ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష

ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన

# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి
- తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి
- ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి
- మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన
- గుండెపోటుతో ప్రభుత్వ టీచర్ మృతి

దుఃఖం దిగమింగుకుని కొడుకు పరీక్షకు హాజరు

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు

స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక

రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి

కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

**కరీంనగర్,ప్రభాత సూర్య :** కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు.

2లో



## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి

అసోం ఎన్నికల ప్రచారంలో

ప్రధాని మోడీ విమర్శలు

**గౌహతి,ప్రభాత సూర్య :** మధ్యప్రాచ్యరో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు జీవితం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన జీవిత ప్రయాణాన్ని 'బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు' అని పేర్కొంటూ, ప్రజాస్వామ్యం ద్వారా సాధించే మార్పు శాశ్వతమని మంత్రి సీతక్క అన్నారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితాన్నిమలుపు తిప్పిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో మార్పు తీసుకురావడం లో మహిళల పాత్ర ఎంతో కీలకమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. వివిధ రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళా నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వ్యాపార వేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం ప్రేరణనిచ్చే విషయమని అన్నారు. ఇలాంటి వేదికలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక-ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో

ముందంజలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి బజార్'ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ? గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒక చిన్న గ్రామం నుంచి వచ్చిన ఆదివాసీ అమ్మాయి మంత్రి కాగలిగిందని? సంకల్పం, విద్య, ప్రజాస్వామ్యం ఏ జీవితాన్నైనా మార్చగలదని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన జనీబీసాబినీసా సంస్థ స్థాపకురాలు శ్రద్ధా శర్మ, నిర్వాహకులను మంత్రి సీతక్క అభినందించారు. మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాకుండా మార్పుకు నాయకులుగా నిలిచే భవిష్యత్తును కలిసి నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు.

# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్!



(మొదటి పేజీ తరువాయి)

చేర్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. గతంలో పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడకుండా కాపాడిన నేపథ్యంలో.. మిగిలిన వారికి కూడా ఇదే భరోసా ఇచ్చి పార్టీలో చేర్చుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ గూటికి తెచ్చేలా ప్లాన్ చేశారు. బీఆర్ఎస్ తరఫున మొత్తం 36 మంది ఎమ్మెల్యేల్లో 10 మందిని అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే కాంగ్రెస్ లో చేర్చుకున్నారు. అదే క్రమంలో మరో 10 మందిని కూడా ఆ పార్టీ నుంచి తీసుకువచ్చి బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని రేవంత్ రెడ్డి వ్యూహరచన చేశారు. అయితే రేవంత్ రెడ్డి వ్యూహాలను పసిగట్టిన బీఆర్ఎస్.. అందుకు దీటుగా పనిచేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. ఇందులో ప్రధానమైనది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు వేయడం, వాటిపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల విషయంలో పట్టుదలగా ఉండటం వల్ల అప్పట్లో కాంగ్రెస్ వ్యూహాలు పారలేదన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ మేరకే అప్పట్లో 10 మంది ఎమ్మెల్యేల జంపింగ్ తోనే ఆపరేషన్ ఆకర్ష్ ముగిసింది. అయితే ఈ 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం వెలువడటం, వారందరికీ క్లీన్ చిట్ ఇవ్వడంతో త్వరలో మరిన్ని జంపింగ్ లను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటిదాకా బీఆర్ఎస్ చేస్తున్న న్యాయపోరాటం వల్ల అనర్హత వేటు పడుతుందన్న భయంతో ఇతర ఎమ్మెల్యేలు గోడ దూకేందుకు సాహసించలేదని అంటున్నారు. ఇప్పుడు ఆ భయం లేకపోవడంతో అధికార పార్టీతో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

**మునిసిపల్ ఎన్నికలతో బలేపేతం..**

మున్సిపల్ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలహీనంగా ఉందనే ప్రచారం జరిగింది. కానీ, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ రికార్డు విజయాలు నమోదు చేయడంతో ప్రభుత్వం వైపు కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా తీసివేయాలన్న తన పాత లక్ష్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తెరపైకి తీసుకువస్తున్నారని అంటున్నారు. పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను కొట్టివేసిన నేపథ్యంలో మరికొందరు విపక్ష ఎమ్మెల్యేలతో సంప్రదింపులు మొదలు పెట్టాలని సీఎం భావిస్తున్నారని, ఈ బాధ్యతలను కాంగ్రెస్ పార్టీలో కొందరు ముఖ్యనేతలకు అప్పగించారని పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. పది మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్, వారు పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని స్పీకర్ భావించడంతో అనర్హత పిటిషన్లు చెల్లలేదంటున్నారు. ఇదే కారణం చూపి భవిష్యత్తులో పార్టీ మారినా తాము కాపాడతామని హామీతో కాంగ్రెస్ నాయకులు ఆపరేషన్ 2.0 స్టార్ట్ చేశారని అంటున్నారు. ఇందులో ఫస్ట్ వికెట్ ఏ ఎమ్మెల్యే అవుతారు? బీఆర్ఎస్ ఎలా రియాక్ట్ అవుతుంది? తన ఎమ్మెల్యేలను ఎలా కాపాడుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరం గ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమెస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమెస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళు ,, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణలో పోలీస్ మెగా నోటిఫికేషన్!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఖాళీ అయిన పోస్టుల వివరాలను తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం.

**భారీగా ఖాళీలు..:** పోలీస్ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా 95361 పోస్టులు ఉండాలి. కానీ ప్రస్తుతం 77,369 మంది మాత్రమే పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. దాదాపు 17,992 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు మిగతా జిల్లాల్లో శాంతిభద్రతలు అదుపులో ఉండాలంటే వెంటనే ఈ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి రాష్ట్ర పోలీస్ శాఖ అందుకే త్వరితగతిన ప్రతిపాదనలు పంపించింది.. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. పోలీస్ ఎంపిక ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుంది కాబట్టి.. ముందస్తుగానే అనుమతులు కోరుతూ ప్రతిపాదనలు పంపారు.

**సర్వీస్ రూల్స్ మార్పు..:** పోలీస్ శాఖలో పదోన్నతులకు సంబంధించి నెలకొన్న వివాదాలు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు జోన్ల వారీగా ఎస్సై పోస్టులను ఇకపై రాష్ట్రస్థాయి పోస్టులుగా మార్చనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సర్వీస్ రూల్స్ లో మార్పులు చేస్తూ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అక్కడ ఆమోదం పొందితే ఎస్ఐల బదిలీ, పదోన్నతులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా జరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల పదోన్నతుల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత భారీ ఎత్తున నియామకాలు జరుగుతున్న నేపథ్యంలో.. అభ్యర్థులు ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సివిల్, ఏఆర్ విభాగాలతో పాటు ఇతర స్పెషల్ బెటాలియన్లలో కూడా పోస్టులు ఉన్నాయి. ఇది నిజంగా నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. పోలీస్ శాఖలో పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు మరింత పటిష్టం చేయడానికి ఖాళీల భర్తీ అత్యంత అవసరం అని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందే తరువాయి వరుస నోటిఫికేషన్లు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

# వైసీపీ నేత అనుచరుడికి బిజెపిలో కీలక పదవి!

(మొదటి పేజీ తరువాయి)

**అధికార ప్రతినిధిగా పదవి..:** భాగ్యనగర్, మలక్ పేట ప్రాంతాల అధికార ప్రతినిధిగా చీకోటి ప్రవీణ్ కుమార్ ని నియమించారు. దీంతో ఆయన ఆయా ప్రాంతాలకు చెందిన బిజెపి వ్యవహారాలకు అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తారు. పార్టీ తరపున కార్యక్రమాల నుంచి మీడియా బ్రీఫింగ్ ల వరకు చీకోటి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. అయితే బిజెపిలో చాలామంది పదవుల కోసం వేచి చూడగా.. చీకోటి ప్రవీణ్ లాంటి వ్యక్తికి కీలక నియామకం చేపట్టడం మాత్రం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది.

**కొడాలి నాని కి సన్నిహితుడు..:** గుడివాడ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొడాలి నాని కి అత్యంత సహచరుడు ప్రవీణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో గుడివాడ కేంద్రంగా కేసినో నిర్వహించి కోట్లాది రూపాయలు దండుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లోనే టిడిపి నేతలు ఫిర్యాదులు కూడా చేశారు. చివరకు పోలీసులు రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చేదాకా పరిస్థితి వచ్చింది. స్విట్జర్లాండ్ తో సహా పలు దేశాల క్యాసినో నిర్వాహకులతో సంబంధాలు ఉన్నాయని స్వయంగా చీకోటి ప్రవీణ్ అప్పట్లో అంగీకరించారు. వైసిపి హయాంలో సంక్రాంతితో పాటు దసరా ఉత్సవాల నాడు క్యాసినో నిర్వహించేవారు. దీని ఎంట్రీ అప్పట్లో లక్షల రూపాయలు ఉండేదన్న ఆరోపణలు ఉన్నాయి. అశ్లీల నృత్యాలు, పేకాటలు, మందు మాదక ద్రవ్యాలు కూడా సరఫరా చేశారన్న కేసులు నమోదయ్యాయి. దీంతో స్విట్జర్లాండ్ కు పారిపోయే ప్రయత్నం చేయగా ఆయనను అప్పట్లో అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ శివార్లలో అతిపెద్ద ఫామ్ హౌస్ కూడా ఏర్పాటు చేసుకుని నెమళ్లు, క్రూర మృగాలు, కొండచిలువలను పెంచడం చీకోటి హాబీ. అలాంటి వ్యక్తి బీజేపీలో ఎప్పుడు చేరారు? ఆయనకు ఇప్పుడు పదవి ఇవ్వడం ఏంటి? అనే చర్చ నడుస్తోంది. బిజెపిలో కష్టపడి పనిచేసిన వారికి కాకుండా.. ఇటువంటి వ్యక్తులకు పదవులు ఇవ్వడం ఏమిటనేది హాట్ టాపిక్ అవుతోంది.

# దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు.

# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారులో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది.

# మార్చి 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగాల ప్రకటన గురించి మాట్లాడాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేసిన.

## బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మర్చి 14)ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 సంవత్సరం ఆగస్టులో అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అసెంబ్లీలో ప్రకటించారు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని. మార్చి 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నోటిఫికేషన్ గురించి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేసిన యువత ఉద్యోగ నోటిఫికేషన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటున్నారు అన్నారు మార్చి 16 వ తేదిన సోమవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల ప్రకటన గురించి మాట్లాడాలని నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో గళం విప్పాలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఆ మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ పక్షాన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అసెంబ్లీలో ఉద్యోగాల ప్రస్తావన గురించి మాట్లాడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్, లవన్ కుమార్, రవి గౌడ్, రాపోలు రాంబాబు, నాగార్జున్, సందీప్, స్వప్న, గాయత్రి, అనూష, అను పల్లవి, శ్వేత, దీప, లక్ష్మి మేఘన, నాగరాజు, మౌన్యనాయక్, రాము, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్ఎస్సి పరీక్షలు

## ఒక విద్యార్థి గైర్హాజరు.. స్కాడ్ అధికారులు తనిఖీలు





**మిర్యాలగూడ మార్చి :-14 (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 12 కేంద్రాలను ఏర్పాటు చేయగా పకడ్బందీ ఏర్పాట్ల మధ్య లాంగ్వేజ్ - 1 తెలుగు పేపర్ ప్రశాంతంగా నిర్వహించారు. 12 కేంద్రాలలో 2,863 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెంట్ మేరీ బాలికల హైస్కూల్, భారత్ హైస్కూల్, హౌసింగ్ బోర్డు కాలనీ చైతన్య హై స్కూల్, బకల్వాడ జడ్పి హైస్కూల్, ఎస్.పి.ఆర్. హైస్కూల్, కాకతీయ కాన్సెప్ట్ హైస్కూల్, సంతోష్ నగర్ అభ్యాస్ టెక్నో హైస్కూల్, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య హైస్కూల్, సంతోష్ నగర్ శివాని హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ మండల విద్యాధికారి డి.ధర్మానాయక్, నల్గొండ జిల్లా డిసిఇబి సెక్రెటరీ స్కాడ్ అధికారులు కే.శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరగనుండగా కేంద్రాలకు పరీక్ష రాసే విద్యార్థులు 40 నిమిషాల ముందే హాజరు కావాలని అధికారులు కోరగా విద్యార్థులు మాత్రం 1 గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లోకి క్షుణ్ణంగా ప్రతి విద్యార్థికి తనిఖీలు చేసి పంపించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేశారు.

# హోప్ ఫౌండేషన్ సేవలు భేష్....

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు....



**చందానగర్ ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 175వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు, యువనాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్బంగా రాఘవ్ రావు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కనువిందు చేస్తున్న హస్తకళలు..

**కొండాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్పత్తుల ఎక్సిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. బాతిక్ పెయింటింగ్, కలంకారీ పెయింటింగ్, మధుబని పెయింటింగ్, టెర్రకోట జ్యువలరీ, వెదురు బుట్టలు, మరిఎన్నో హస్తకళా ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నవి. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి ఇంద్రాణి మరియు ఉదయ్ కృష్ణ తమ కూచిపూడి నృత్య ప్రదర్శనలో నటేశ కౌతం, కామాక్షి స్తుతి, కొలువైతివారంగా సాయి మరియు మరకతమణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. భరతనాట్య ప్రదర్శనలో శ్రీమతి రమ్య ప్రదీప్, డాక్టర్ ఆనంద్ మీనన్, శారణ్య లు తమ భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, అర్ధనారీశ్వర అష్టకం, ఆంజనేయ కీర్తనం, అన్నమయ్య కృతి, దేవి స్తుతి మరియు అభంగ్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు శ్రీమతి చైతన్య కుసుమ ప్రియ ముఖ్య అతిథిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.





# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## కల్లుగీత కార్మికులకు 4000 పెన్షన్ ఇవ్వాలి

**మిర్యాలగూడ మార్చి 14:-( ప్రభాత సూర్య):** ఈనెల 16న కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు దినదిన గండం నూరేళ్లు ఆయుష్షుగా జీవితాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తాము అనేక పర్యాయాలు తమ బాధల గురించి తెలిపిన పట్టించు కోవడంలేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించాలని అదేవిధంగా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రూ.4000 పెన్షన్ ను రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా పెంచాలని వారి డిమాండ్ చేశారు. భర్త చనిపోతే భార్యకు వెంటనే పెన్షన్ వర్తింపజేయాలని నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలని వారు కోరారు. జిల్లాలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా ను విడుదల చేయాలని సమస్యల సాధన కోసం ఈనెల 16న స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి చనగాని లక్ష్మయ్య అధ్యక్షులు బోడ వెంకన్న వేములపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మ గాని శీను అయితే గాని పాపయ్య దామరచర్ల మండలం అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ దుర్గయ్య గొల్లపల్లి ప్రసాదు పాల్గొన్నారు.

# కేశవపురం, రామోజీతండాలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్





**మిర్యాలగూడ మార్చి 14:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మండలం కేశవపురం, రామోజీ తండా గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు.అతిత్వరలో మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల దృష్టి.. డ్రైవర్లకు అవగాహన...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ లో నీ 100 ఫీట్ జంక్షన్ లో శనివారం నాడు డ్రైవర్లు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ.. వేగ నియంత్రణ, లేన్ క్రమశిక్షణ, రోడ్డు ప్రమాదాలకు దారితీసే నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సీట్‌బెల్ట్--హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై వివరించారు. పాదచారులు, ఇతర వాహనదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిస్తూ రక్షణాత్మక డ్రైవింగ్ ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎచ్ ఓ శ్రీధర్ కుమార్, ఎస్ ఐ లు టీవీ రావు, రాములు తదితరా సిబంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ప్లెక్సీలు పెట్టకూడదు

## అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు




**మునుగోడు మార్చ్ 14 (ప్రభాత సూర్య):** మునుగోడు చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి పోస్టర్ లు, గానీ,మరణించిన వారి ప్లెక్సీలు గానీ, మరియు ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్లెక్సీలు పెట్టకూడదని అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు ఆధ్వర్యములో శనివారం రోజు గమనిక బోర్డు కు సంబంధించిన ప్లెక్సీ ఏర్పాటు చేశారు..ప్రతి ఒక్కరు కోట్లమందికి వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నారు..అంబేద్కర్ గారిని గౌరవిస్తూ వివిధ పార్టీల,యువజన సంఘాల,మరియు ప్రజలు ఎవరు కూడా ప్లెక్సీలు పెట్టకూడదని కోరారు..నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..

# శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకావిష్కరణ

## పుస్తకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్



**మల్కాజిగిరి, మార్చి 14(ప్రభాత సూర్య):** తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు సాహితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ ఎక్సలెన్స్ జాతీయ పురస్కార అవార్డు గ్రహీత, కవయిత్రి శ్రీలత దావన్ రచించిన 'నిశ్శబ్ద ప్రయాణం' పుస్తకాన్ని శనివారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ , తెలుగు భాష సాంస్కృతికశాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీలత దావన్ తన లోని వేదనని భావోద్వేగంతో రాసిన కవిత చాలా చక్కగా ఉందని పేర్కొన్నారు. సామజిక వ్యవస్థలో స్త్రీలకు సరైన స్థానం కల్పించాలని తాను రాసిన పుస్తకం అభినందనియమని తెలిపారు. సమాజం లో మహిళలకు సరైన గుర్తింపు లభించినప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. ఈ పుస్తకం ద్వారా మహిళలో దాగి ఉన్న మానసిక వేదన ని బయటపెట్టిందన్నారు. శ్రీలత దావన్ భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించి మరింత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి రాములు,కుసుమ రాధా,చిలుక భాస్కర్, గిన్నారపు ఆదినారాయణ, డాక్టర్ సుదర్శన్ బాలబోయిన, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్సిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిధిగా హాజరైన బైండ్ల కుమార్

**పటాన్చెరు,మార్చి 14, ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మాన్ ఫోర్ట్ సోషల్ ఇన్సిట్యూట్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా సీనియర్ నాయకులు, సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బైండ్ల కుమార్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారని, మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం బాగుంటుందని ఆయన అన్నారు, మహిళల అభివృద్ధి కోసం ఎం ఎస్ ఐ సంస్థ కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలోఎం.ఎస్.ఐ సంస్థ ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత

## మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నేత,న్యాయవాది కర్ణం లింగయ్య



**మాడ్గులపల్లి,ప్రభాత సూర్య (మర్చి 14) ప్రతినిధి :** సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర అపూర్వమని, కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమని మాడ్గులపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది ,కాంగ్రెస్ నాయకులుకర్ణంలింగయ్యపేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని విద్య, ఉపాధి, రాజకీయాలు, శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగస్వాములవుతున్నారని తెలిపారు .మహిళల ఆత్మవిశ్వాసం, పట్టు దల, కష్టపడి పనిచేసే తత్వం సమాజానికిస్ఫూర్తిగానిలుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కర్ణం లింగయ్య పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మహిళల భద్రత, గౌరవం,సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. విద్యావంతమైన మహిళసమాజానికిమార్గదర్శకురాలిగా నిలుస్తుందని, అందుకేబాలికల విద్యకుప్రత్యేకప్రాధాన్యతఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండావారిహక్కులు,అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని కర్ణం లింగయ్య పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగివిజయశిఖరాలను అధిరోహించాలనిఆకాంక్షించారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా, సంతోషంగా, గౌరవంతో జీవించాలని కోరుకుంటూ అంతర్జాతీయ మహిళాది నోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు.

# మునగనూరులో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

# ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య::** ప్రభుత్వం కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఏర్పాటు చేశామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆదిబట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూరు డివిజన్ మునగనూరు లొ నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు .నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయం తో మునగనూరు,తొర్రూరు, రాగన్నగూడ, తుర్కయంజాల్, మన్నెగూడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురం వెళ్ళల్సిన అవసరం ఇకపై ఉండదాని తెలిపారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ ప్రాంత ప్రజలు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు ఈ కార్యాలయం ప్రారంభంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.రిజిస్ట్రేషన్ కార్యాలయం మునుగనూర్ కు రాకుండ అడ్డుకుందేందుకు కొందరు కుట్రలు చేసిన పట్టుపట్టి మీకోసం మునగనూరు కు తీసుకువచ్చానని ఎమ్మెల్యే తెలిపారు.రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిపించాలని ఎక్కడ అవినీతి అనేది లేకుండా అధికారులు పని చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మల్ రెడ్డి యాదిరెడ్డి,టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,సబ్ రిజిస్టర్ విజయ్,మాజీ కౌన్సిలర్స్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కోషిక ఐలయ్య, నాయకులు వేముల అమరేందర్ రెడ్డి,రేవలి యాదగిరి,నక్క శ్రీనివాస్ గౌడ్,దోమలపల్లి అంజయ్య,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

## వెలంగిని గ్లోబల్ స్కూల్ 4వ వార్షికోత్సవం

## 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్

### పాఠశాల చైర్మన్ బాల సన్నీ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ రెడ్డి




**చౌటుప్పల్ ,మార్చి14, ప్రభాత సూర్య :** విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం హనుమాన్ నగర్ కాలనీలోని వేలంగని గ్లోబల్ పాఠశాల నాలుగో వార్షికోత్స వాన్ని పాఠశాల చైర్మన్ బాలసన్ని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుడ్డా సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాలలో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాల కృషి చేయడం అభినందనీయం అన్నారు. పాఠశాల స్థాపించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ క్రాంతి కుమార్ ను అభినం దించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యా యులు కూడా విద్యార్థులను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తయారు చేయాలని సూచించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శిం చిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ అంశాలపై రూపొందించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షఅతిరేకాలతో అభినందించారు. అనంతరం సంస్థ నిర్వాహకులు బాల సన్నీ రెడ్డి, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ... విద్యతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి, మౌనిక, శ్రీలత, నీరజ,ప్రగాణ్య,పూజిత, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ మార్చి 14:-( ప్రభాత సూర్య ) మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డ్ ఇస్లాం పురలో శనివారం మాజీ కౌన్సిలర్ ఘని కౌన్సిలర్ ఫరూక్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం 24వ రోజు ఉపవాస దీక్షలలో భాగంగా ఇఫ్తార్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముస్లింలతో ఇఫ్తార్ విందు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భక్తి శ్రద్దతలో నిర్వహించే పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను 24 రోజులు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరు పవిత్ర ఉపవాస దీక్షలను భక్తి శ్రద్దలతో పూర్తి చేసుకొని అల్లా ఆశీస్సులు పొందాలన్నారు. ఎల్లప్పుడూ మిర్యాలగూడలో కుల మతాలకు అతీతంగా ఐకమత్యంతో ఉంటూ పరస్పరం గౌరవించుకుంటూ సమాజానికి ఆదర్శ వంతంగా ఉండాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులకు అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, షేక్ అబ్దుల్లా, ఇంద్రకుమార్, రవి నాయక్, మత పెద్దలు, పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

### క్రైస్తవ సమాజానికి పాటుపడుతున్న దీపక్ జాన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్

**ఇబ్రహీంపట్నం,మార్చి 14, ప్రభాత సూర్య:** క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్, ఐయంపీసీ చైర్మన్ రెవ్.డి.కరుణాకర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పాస్టర్ ఎం.విక్టర్ సన్నుత్, తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఐసీపీసీలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా గ్రేవియార్డ్స్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి చర్చి అలంకరణ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ సందర్భంగా లవ్ ఫీస్ట్ నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీసీ సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే



వారికి స్వయంగా రెవిన్యూ అధికారులతో మాట్లాడి సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సమస్యలతో వచ్చే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా స్వాగతించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా రాబోయే రెండు మూడు నెలల్లో జీఓ జారీ చేసి అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రయాణ సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ స్కూటర్లు, పాస్టర్లకు నెలసరి వేతనం అందించే అంశాలపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో క్రైస్తవుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద క్రైస్తవులను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీపీసీ అధ్యక్షులు రెవ.కె.దినాకర్ మాట్లాడుతూ.. క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ క్రైస్తవులకు ఒక దీపం, దిక్సూచి వంటివారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పేద క్రైస్తవులకు మరిన్ని సేవలు అందించాలని దేవునికి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీసీ కార్యదర్శి రెవ.ఆర్.దేవకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాటల్లో కాదు చేతల్లో చూపించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్....



**ఆలేరు మార్చి 14 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం వద్ద అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే కాలయాపన చేరుతున్నారని మాటల్లో కాదు చేతల్లో చూపించాలని ఎమ్మెల్యే ని డిమాండ్ చేసిన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం. ఆలేరు పట్టణంలో స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గత రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మరియు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో ప్రకటన చేయించడం జరిగింది. ఎమ్మెల్యే కూడా ఎన్నో సందర్భాల్లో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగిందని,కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అధికార ప్రకటన రాకపోవడం సూచనీయము. అలాగే మొన్న జరిగిన గ్రామపంచాయతీ మరియు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార సభలో మన ఎమ్మెల్యే త్వరలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారని, ప్రతి ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ అంశాన్ని తెరమీద తీసుకొచ్చి ఓట్లు దండుకోవడం కోసం ఈ రకంగా ప్రకటనలు చేరుతున్నారని తెలిపారు.కావున మాటల్లో కాదు చేతల్లో చూపించాలని ఎమ్మెల్యే ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే మూడుసార్లు రాష్ట్ర అసెంబ్లీలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ప్రస్తావన తీసుకురావడం జరిగిందని, కానీ ముఖ్యమంత్రి ని కలిసి అధికారికంగా ప్రకటన చేయించడం లేదని అన్నారు. బహుశా ఎమ్మెల్యే కి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో చిత్తశుద్ధి లేదని అన్నారు.అలాగే ఆలేరు పేరుకే అసెంబ్లీ అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి పోతుందని ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తప్ప వేరే అవకాశం లేదని, అలాగే ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండాల్సిన సబ్ రిజిస్టర్ కార్యాలయం,ఆర్ అండ్ బి, ఏసిపి కార్యాలయాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యన ప్రకటించిన ఆలేరు అసెంబ్లీకి రావలసిన ఇంటిగ్రేటెడ్ స్కూలు మరియు మెడికల్ కాలేజ్ వంద పడకల హాస్పిటల్ వేరే ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ రకంగా పాలకులు ఆలేరును పూర్తిగా నిర్వీర్యం చేయుచున్నారు అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ విషయంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇప్పటికైనా మన ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి ని కలిసి ఆలేరు రెవెన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన విడుదల చేయించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమ కార్యచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ కో కన్వీనర్లు మొరిగాడి చంద్రశేఖర్, పుట్ట మల్లేష్ గౌడ్ ,మధు ,కామిటికారి అశోక్, కెమిడీ ఉప్పలయ్య, వడ్డేమాన్ నరేందర్, బాంబే రవి, యెలుగల కుమారస్వామి ,కుర్షిత్ పాష మంచన మల్లేశం, నెమలి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు శంకర్

**మిర్యాలగూడ , మార్చి 14:-( ప్రభాత సూర్య):** గ్రామాలలో నివసిస్తున్న పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి శంకర్ కోరారు. శనివారం మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశంలో ప్రజానాట్య మండలి నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో పేదలైన కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కళాకారులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని ప్రభుత్వం తరఫున జరిగే కార్యక్రమాలకు కళాకారులను ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి పల్లా. ప్రసాద్, ఉపాధ్యక్షులు పుట్టల. సైదులు, పి.రమణ, ఎ.సైదులు, బి.శైలజ తదితరులు పాల్గొన్నారు.





## కొండాపూర్ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

### పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు....

కొండాపూర్ ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లా ఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో మార్తాండ నగర్ లో శనివారం రోజు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి స్థానిక నాయకులతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, సీనియర్ నాయకులు అదర్స్ రెడ్డి, కలిదిండి రోజా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్, మమత, రామక్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి, మాజిద్, సంతోష్ నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శివానందం.

**పటాన్చెరు , మార్చి 14,ప్రభాత సూర్య :** మండలం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన శివానందం మర్యాదపూర్వకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసిన మార్కెట్ కమిటీ పటాన్చెరు మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ అయిన శివానందం, నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు తమకు అప్పాజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని మంత్రికి హామీ ఇచ్చారు.అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కూడా కలిసి, తనపై నమ్మకం ఉంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో నందిగామ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ శ్రీకాంతరెడ్డి.కొడకాంచి కృష్ణ , వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదాసు రాజశేఖర్, మార్కెట్ కమిటీ సభ్యులు కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## సహాయకులుతో పది పరీక్ష రాసిన పోలియో విద్యార్థిని వెన్నెల



**మిర్యాలగూడ మార్చి 14:- (ప్రభాత సూర్య ) :** చేతులు చచ్చు బడ్డ చదువుపై ఉన్న శ్రద్ధ, పట్టుదలతో పదో తరగతి వరకు చేరుకున్న మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పరీక్ష రాస్తున్నారు. పుట్టుక తోనే పోలియోతో కాళ్లు చేతులు పనిచేయనీ పదో తరగతి విద్యార్థిని వెన్నెల మంచిగా చదవడం జరుగుతుందనీ తండ్రి రవి అన్నారు. కానీ చేతితో రాయడం కష్టం కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో ఇదే పాఠశాల చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని (స్క్రైబ్) సహాయకులుగా నియమించి పదవ తరగతి పరీక్ష కు మిర్యాలగూడలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రానికి హాజరయ్యారు. పరీక్షలలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా వెన్నెల, మిర్యాలగూడ అభ్యస్ టెక్నో స్కూల్ కేంద్రం ఎండి.దిల్షాద్ మొత్తం 13 మంది విద్యార్థులకు రాసేవారికి అనుమతించారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలలో 7 సబ్జెక్టులు పరీక్ష రాయాల్సి ఉండగా ఇలాంటి వారికి ఏదో ఒక పరీక్ష మినహాయింపు అవకాశం ఉండగా వెన్నెల ఇంగ్లీష్ పరీక్ష మినహాయింపు ఇచ్చారని తెలిసింది.

## పదవ తరగతి విద్యార్థులకు ఆటో సౌకర్యం..

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి14:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల,రెడ్డి ఖానాపూర్ గ్రామాలకు చెందిన,పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆటో సౌకర్యం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి కోటంల వెంకటేష్,యువనాయకుడు ఆందోలు కళ్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు విద్యార్థిని విద్యార్థులు సమయానికి చేరుకొని పరీక్షలు రాయాలనే ఉద్దేశంతోనే 5 ఆటోలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు అందొల్ కళ్యాణ్ కుమార్, ఆందోలు రామన్న,కటిక దేవేందర్, ఎండి.అజీజ్,సున్నపు బాలేష్ తదితరులు ఉన్నారు.





## గ్యాదపాక నతాని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి...



**ఆలేరు మార్చి 14 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఈటీవీలో చనిపోయిన గ్యాదపాక నతని వారి కుటుంబాన్ని శనివారం రోజున రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జనగం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, వార్డు మెంబర్స్ ఎండి మస్తాన్, అచ్చిని బిక్షపతి, పార్టీ నాయకులు శివరాత్రి లక్ష్మయ్య, గ్యాదపాక మల్లేష్, యాదగిరి, సదానందం, గాజుల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ప్రారంభించిన తంబూరి దయాకర్ రెడ్డి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం దంసలాపురం -కొత్తూరు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం సర్కిల్ వద్ద ఎస్ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబాను మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ నాణ్యమైన పసందైన వంటకాలతో వినియోగదారులకు సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఒగ్గు శివ మాట్లాడుతూ చికెన్ బిర్యాని రోటి పరోట వంటి ఐటమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు ఒగ్గు శివ స్థానిక డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు చల్లా సాంబశివరావు అరుణ బ్లెస్సి బన్ను స్థానిక నాయకులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డుగా ఉన్న బోర్డులు తొలగింపు శభాష్ మున్సిపల్ కమిషనర్ అంటున్న ఆలేరు ప్రజలు...



**ఆలేరు మార్చి 14 ప్రభాత సూర్య :** ఆలేరు మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపుల షాపుల ముందు ఉన్న బోర్డులను పరిశిలించి వాహనదారులకు, పాదచారులకు, ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న బోర్డులను తొలగించే కార్యక్రమంను పరిశిలించిన కమిషనర్ కే.శ్రీనివాస్ రెడ్డి సిబ్బందికి తగు సూచనలు చేశారు. షాపుల యజమానులు రోడ్డుకు అడ్డుగా ఎటువంటి బోర్డు పెట్టకుండా ఉండాలని మరియు మున్సిపల్ సిబ్బందికి సహకరించ వలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి.జగన్ మోహన్, శానిటేషన్ సూపర్ వైజర్లు పోరెడ్డి ప్రసాద్, యెలగల శివ, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆనందోత్సవాలతో స్మార్ట్ కిడ్జ పాఠశాల వార్షికోత్సవ సంబురం

### స్మార్ట్ కిడ్జ పాఠశాలలో విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం...నగర మేయర్ పునుకొల్లు నీరజ

### అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు







**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 14వ వార్షికోత్సవం పాఠశాల మైదానంలో శనివారం అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో సంబురంగా జరిగింది. తొలుత విద్యార్థుల స్వాగత నృత్యంతో అతిధులను తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి అధ్యక్షఉపన్యాసం చేశారు. తమ పాఠశాల గత 14 సంవత్సరాలుగా విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు సాంస్కృతికం సైన్స్ ఎక్స్పో ఒలింపియాడ్ లు తదితర అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో తమ పాఠశాలకు ఎక్సలెన్సీ పురస్కారం లభించడం పాఠశాల పనితీరుకు దర్పణంగా నిలిచిందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చి దిద్దుతున్నామన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్య అతిథి నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ చిన్నారులను స్మార్ట్ కిడ్జ పాఠశాలలో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినంద నీయం అని పేర్కొన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జాతీయ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలలో పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక బహుమతులను సొంతం చేసుకోవడం వారి ప్రతిభకు దర్పణంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుల్లో ఎదిగేందుకు స్మార్ట్ కిడ్జ పాఠశాలను ఎంపిక చేసుకోవడం హర్షనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య గత సంవత్సర కాలంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమాల వివరాలతో పాఠశాల నివేదికను సభలో సమర్పించారు. ఈ వార్షికోత్సవంలో మరో అతిథి స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు హుషారుగా పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో గ్రాడ్యుయేషన్ డే వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులు బహుమతి ప్రధానం చేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద సాంప్రదాయ పాశ్చాత్య నృత్యాలు లఘు నాటికలు హోరెత్తించాయి. అఖండ కంగువా నరసింహ స్వామి అవతారం సమ్మక్క సారక్క నృత్యం సబికులను మంత్రముగ్ధులను చేశాయి. నూతన ఒరవడితో వినూత్నంగా డిజిటల్ లైట్ల వెలుగు జిలుగులతో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అందరిలో ఉత్సాహాన్ని నింపింది.






## విద్యార్థులకు పరీక్ష ప్యాడు , పెన్నులు బహుకరించిన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ .....

**ఆలేరు మార్చి 14 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణశీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ శనివారం రోజున విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని,భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు.పదవ తరగతి పరీక్షలను బాగా రాసి, మంచి మార్కులను సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, తమ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. పుస్తకా లతో పాటు, సమాజాన్ని చదివి, మంచి పౌరులుగా రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో సాయితేజ, నరేందర్,మహేష్ తదితరులు న్నారు.



## 21 వార్డులో ఇఫ్తార్ విందు ఏర్పాటు

**నల్గొండ ప్రభాత సూర్య :** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ ఆమెర్ అలీ అన్నారు. శనివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 21వ డివిజన్ బిటిఎస్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇబ్రహీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలంతా రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, నదీమ్ , ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతులు పూజలు

### రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్

### కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

శ్రీశైలం:శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## నిర్మాణ భవనం వద్ద వాచ్‌మెన్ దంపతుల హత్య

హైదరాబాద్: నగర శివారు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ దంపతులను కొందరు దుండగులు దారుణంగా హత్య చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గురుదు మండలం దొంగచింత తండాకు చెందిన దంపతులు సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) కొంతకాలం కింద జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనానికి వాచ్‌మెన్‌గా పనిలో చేరారు. అక్కడే నిర్మాణంలో ఉన్న భవనం దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పనికి వచ్చిన భవన నిర్మాణ సిబ్బంది.. వాచ్‌మెన్ దంపతులను దారుణంగా హత్య చేసినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు.. ఘటనాస్థలిని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేపట్టారు.

## టోలీచౌక్ ప్రాంతంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్: టోలిచౌకి కుతుబ్‌షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో శనివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికులను ఒక్కసారిగా భయాందోళనకు గురిచేసింది. రంజాన్ మాసంలో మసీదులో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న వారు

ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. అయితే మసీదు కమిటీ, స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దాదాపు 2000 మంది ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడం వల్ల కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నగరంలోని టోలిచౌకి ప్రాంతం ఎప్పుడూ జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం. ముఖ్యంగా రంజాన్ మాసంలో ఈ ప్రాంతంలోని మసీదులు భక్తులతో కిక్కిరిసిపోతాయి. అలాంటి సమయంలోనే కుతుబ్ షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ పక్కన ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మొదట చిన్నగా ప్రారంభమైన ఈ మంటలు కాసేపట్లోనే భారీగా ఎగిసిపడుతూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేశాయి.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల ఎంపిక

మార్చి 16న సర్వేలులో స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపికలు: ఎంఈఓ జి. శ్రీనివాసులు



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక పరీక్షలు ఈనెల 16 సోమవారం నాడు సర్వేలులోని టీఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఆయన వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలతో కలిసి ఈ వివరాలను వెల్లడించారు.ఈ ఎంపికలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ముఖ్యంగా దొడ్డి కాళ్ళు, ఫ్లాట్ ఫీట్, వెన్నెముక వంగిన వారు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు, బౌ లెగ్స్ ఉన్న వారు ఈ పరీక్షలకు అనర్హులని ఆయన స్పష్టం చేశారు.ఎంపికలో భాగంగా విద్యార్థులకు ఎత్తుకు తగ్గ బరువు పరీక్షతో పాటు..30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, 6x10 మీటర్ల షటిల్ రన్, మెడిసన్ త్రో బాల్, వర్టికల్ జంప్ మరియు ఫ్లెక్సీబిలిటీ టెస్టులు నిర్వహిస్తారు.ఎంపికకు వచ్చే విద్యార్థులు తమ వెంట 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు, పాఠశాల నుండి బోనాఫైడ్ సర్టిఫికెట్, 3వ తరగతి పాస్ సర్టిఫికెట్, కుల మరియు జనన ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలి. ఈ అవకాశాన్ని మండలంలోని అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## సంస్థాన్ లో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

### మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14(ప్రభాత సూర్య ) :** సంస్థాన్ నారాయణపురం మండలంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాVI. నారాయణపురం మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్దులకు 402 మంది హాజరు అయ్యారు.మండలలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ముందే చెకింగ్ చేసి పరీక్ష హాల్ లోపడికి పంపారు. మండల వ్యాప్తంగా మొత్తం 402 మంది విద్యార్దులకు 402 మంది హాజరు అయ్యారని మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు తెలిపారు.. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు..

## పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ ద్వితీయ వార్షికోత్సవం

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం శివాజీ నగర్ మున్సిపల్ పార్కు సమీపంలో ఉన్న పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్, మరియు ద్వితీయ వార్షికోత్సవం కు ముఖ్య అతిథిగా డీఎస్పీ శివరాం రెడ్డి హ్యారిన సుల్తానా, లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడారు. చిన్నప్పటినుంచి ప్రీ ప్రైమరీ స్కూల్ నుంచి యూకేజీ వరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ని అందజేశారు. నాణ్యమైన విద్య, సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థుల ప్రతిభ సృజనాత్మకతను వెలికితీస్తూ భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. విద్యార్థులకు మార్కులే కాదు జీవితంలో ఎదిగే నైపుణ్యం కావాలని గుర్తు చేశారు. స్టేజ్ మీద విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఉబేదుల్లా డైరెక్టర్, కలిముల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా 'సర్వజ్ఞ సృజనోత్సవ వేడుకలు'







**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి :** ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సర్వజ్ఞ సృజనోత్సవ్ పేరిట అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రజా కవి సినీ గేయ రచయిత పద్మశ్రీ సుద్దాల అశోక్ తేజ గౌరవ అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ విచ్చేశారు. పాఠశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ డైరెక్టర్ నీలిమ గారితో కలిసి అతిదులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక సృజనాత్మక కళలతో పాల్గొని అద్భుతమైన ఆకర్షణాలు చూపారు.ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ గారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు అనేది ప్రాథమికంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంపైనే ఆధారపడి ఉంటుందని వారు బాగుంటేనే పిల్లల జీవితాలు బాగుంటాయని ఉద్ఘాటించారు.ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్ తేజ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పిల్లలు చపట్లు కొట్టేటప్పుడు ఒక్కసారి అనుకోని కొట్టాలి. ఇవే రేపు జీవితం లో నేను కూడా కొట్టించుకోవాలి అన్నారు."మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలి. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి" అని సూచించారు. సర్వజ్ఞ వంటి గొప్ప విద్యాసంస్థలు పిల్లల లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సర్వజ్ఞ ఒక 'రైట్ ఛాయిస్' అని పాఠశాల విశిష్టతను కొనియాడారు. ఇరోజులోగా మారోజుల్లో కూడా ఇటువంటి సర్వజ్ఞ వంటి విద్యాసంస్థలు ఉంటే మా జీవితం కూడా ఎంతో గొప్పగా ఉండేదని బాధ తో అసూయ పడుతున్నా అని అన్నారు.అనంతరం చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సర్వజ్ఞ కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా మేము ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము అన్నారు.డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతుంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి విద్యార్థిని ఒక ఆణిముత్యంలా తీర్చిదిద్దడమే మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.





# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోన్ రెడ్డి యాదయ్య తల్లీ కోన్ రెడ్డి ఈదమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యం తో మరణించారు విషయం తెలుసుకున్న నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు. పూల మాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం ఈ యొక్క ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఒకటవ వార్డ్ నెంబర్ బల్గూరి శివసాగర్ చేతులు మీదిగా అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, బద్దం గిరి,కోన్ రెడ్డి చిన్న నరసింహ, శ్రీరామ్,సికిలమెట్ల సాయి, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం

**ఎయిర్ స్పేస్ మూసివేతతో ఇక్కట్లు.. 13 అంతర్జాతీయ విమానసర్వీసులు రద్దు**

హైదరాబాద్,మార్చి14 : మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణికులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు శనివారం రద్దు అయ్యాయి. మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు. మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా ఆయా దేశాల ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేశారు. ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడుల వల్ల అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ పూర్తిగా ప్రభావితమైంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ప్రధానంగా ఈ దేశాలకు వెళ్లాల్సిన విమానాలు నిలిచిపోయాయి. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, ఇరాన్, ఇజ్రాయిల్ విమానాలు రద్దు అయ్యాయి. విమానాల రద్దుతో ఎయిర్‌పోర్ట్‌లో వేచి ఉన్న ప్రయాణికులకు అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రయాణికులు మీ విమానానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి సంబంధిత ఎయిర్‌లైన్స్ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. టికెట్ రీ-బుకింగ్ లేదా రీ-రూటింగ్ కోసం ఎయిర్‌లైన్ ప్రతినిధులతో మాట్లాడాలని అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయని... ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందే తమ విమాన సమయాలను ఒకసారి సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.

## 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

హైదరాబాద్,మార్చి14:రవాణా రంగం అభివృద్ధి, విద్యుత్ వాహనాలు తదితర అంశాలపై చర్చించేందుకు హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి రవాణా శాఖ కమిషనర్, ఇతర కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 17న హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్‌లో 2వ నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో రవాణా రంగం, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, నగర రవాణా అభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎలేట్స్ టెక్నోమీడియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ ముఖ్య భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు.

## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్‌కు స్వేచ్ఛ

### నిర్బంధాన్ని రద్దు చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు

న్యూఢిల్లీ,మార్చి14: పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ నిర్బంధాన్ని రద్దు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. లద్దాఖ్ కు రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ గతేడాది లేహ్ ప్రాంతంలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది గాయపడ్డారు. ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే ఈ ఆందోళనలు జరిగాయని కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలోనే జాతీయ భద్రత చట్టం కింద అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో కస్టడీలోకి తీసుకున్నట్లు హోంశాఖ ప్రకటనలో వెల్లడించింది. లద్దాఖ్‌లో శాంతికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో వాంగ్‌చుక్ నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. అయితే, ప్రస్తుతం కొనసాగుతున్న బంద్‌లు, నిరసనల వాతావరణం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాయని అభిప్రాయపడింది.

## దళిత అమ్మాయికి మోసం: ఎమ్మెల్యే పిఏ అరెస్ట్

జయశంకర్ భూపాలపల్లి,మార్చి14:భూపాలపల్లి ఎమ్మెల్యే పీఏ శ్రీనివాస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ దళిత యువతిని ప్రేమపేరుతో మోసం చేశాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఎమ్మెల్యే కు పర్సనల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్.. హనుమకొండలో పరిచయమైన చిట్యాల మండలానికి చెందిన ఓ దళిత అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. చాలాకాలంగా ప్రేమించుకోవడంతో పాటు పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. అంతలోనే ఓ పోలీస్ కుటుంబానికి చెందిన అమ్మాయితో పెండ్లి సంబంధం కుదుర్చుకున్నాడు. విషయం తెలుసుకున్న బాధిత అమ్మాయి కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌పై చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పెద్ద మనుషుల పంచాయితీలో సైతం శ్రీనివాస్ అమ్మాయితో పెండ్లికి నిరాకరించాడు. దీంతో అతడిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అమ్మాయిని మోసం చేసిన కేసులో రిమాండ్‌కు పంపినట్టు చిట్యాల సీఐ మల్లేశ్ యాదవ్ తెలిపారు.

# అందుకే మాడలింగ్ వదిలేశా

మాడల్‌గా కెరీర్ మొదలుపెట్టి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అస్సాం బ్యూటీ కాయాదు లోహర్. 'డ్రాగన్' సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ సృష్టించిన కాయాదు.. 'అల్లూరి' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. వరుస సినిమాలతో బిజీగా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా విశ్వక్‌సేన్ హీరోగా తెరకెక్కిన 'ఫంకీ'తో మరో హిట్ కొట్టింది. ఈ సందర్భంగా అస్సాం ఆసమ్ బ్యూటీ కాయాదు పంచుకున్న కబుర్లు ఇవి.. మాది అస్సాం. నేను అక్కడే పుట్టాను. మహారాష్ట్రలో పెరిగాను. ఎందుకో తెలియదు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి. ఆ క్రమంలో కొన్నాళ్లు మాడలింగ్ చేశాను. సినిమాల మీదే ఫోకస్ చేయాలని మాడలింగ్ వదిలిపెట్టాను.'కష్టపడాలి, చిత్తశుద్ధితో ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి' నాకు తెలిసిన ఫార్ములా ఇదే! ఇండస్ట్రీలో పరిచయాలు లేకపోవడంతో ప్రతి ఆడిషన్‌లో నన్ను నేను నిరూపించుకోవాల్సి వచ్చేది. ఎంత కష్టపడ్డా ఫలితం రాకపోవడంతో డిప్రెషన్‌లోకి వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఫంకీ షూట్ మొత్తం ఫన్నీగా జరిగింది. డైరెక్టర్ అనుదీప్ చలాకీ మనిషి. నవ్వుతూనే యాక్షన్ చెప్పేస్తాడు. షాట్ ఒకే అవ్వగానే మళ్లీ నవ్విస్తాడు. విశ్వక్‌సేన్ కూడా మంచి వ్యక్తి. మొత్తంగా 'ఫంకీ' షూటింగ్ చాలా ఎంజాయ్ చేశా. తెలుగులో ఇది నా రెండో సినిమానే అయినా, భాష పరంగా పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటా. నాకు సంబంధించిన ఫొటోలు పోస్ట్ చేస్తుంటా. వాటివల్ల కొన్నిసార్లు ట్రోల్స్ కూడా ఎదుర్కొన్నాను. సోషల్ మీడియాలో పుట్టుకొచ్చే పుకార్లు, ట్రోల్స్ చూసినప్పుడు ఒక్కోసారి చిరాగ్గా అనిపిస్తుంది. కానీ, ఆ కామెంట్లకు నేను బాధపడటం ఏమిటని ఇగ్నోర్ చేస్తా. గతంలో కొన్ని సినిమాలు చేసినా డ్రాగన్ సినిమాతోనే మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా విజయం సాధించడంతో ప్రస్తుతం పది సినిమాలకు సైన్ చేశా. నాని నటిస్తున్న ప్యారడైజ్, సింబు హీరోగా వస్తున్న ఎస్‌టీఆర్-49 ఈ లిస్టులో ఉన్నాయి. వచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నది నా ఆలోచన. అందుకే ప్రతి కథలో నన్ను నేను ఊహించుకొని చేస్తున్నా. పారడైజ్‌లో కొత్తగా కనిపిస్తా. తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నా.








## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి సెకండ్ సింగిల్ కు యూట్యూబ్ లో విశేష స్పందన

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి రెండో పాట విడుదలైంది. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో విడుదలైన ఈ పాట యూట్యూబ్‌లో విశేష స్పందనతో దూసుకెళ్తోంది. ముఖ్యంగా పవన్ అభిమానులను ఈ పాట ఉర్రూతలూగిస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరచిన ఈ పాటకు చంద్రబోస్ పవర్‌ఫుల్ సాహిత్యం అందించారు. 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే హుక్ లైన్‌తో మొదలయ్యే ఈ పాట, పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండటంతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీలో జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో అభిమానుల మధ్య ఈ పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ, పవన్ గత రెండు దశాబ్దాలుగా మెడ పట్టుకోవడం ఒక మేనరిజంగా చేస్తున్నారన్నారు. దానికి మాట రూపం ఇస్తే బాగుంటుందని 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ రాశానని చెప్పారు. దాన్నే హుక్ లైన్‌గా తీసుకుని చంద్రబోస్ కేవలం 8 గంటల్లో అద్భుతమైన పాట రాశారని తెలిపారు. ఇది పవన్‌పై అవగాహనతో రాసిన పాట అని, దేవిశ్రీ పాటాభిషేకం చేస్తే, చంద్రబోస్ సిరాభిషేకం చేశారని ప్రశంసించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. చిత్రాన్ని ఈ ఏడాది మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# తమిళంలో బంపరాఫర్

తెలుగమ్మాయి శ్రీలీల అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకుంది. ఇప్పటికే తెలుగులో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న ఈ అందాలభామ.. 'పరాశక్తి' సినిమాతో తమిళచిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఫలితం ఎలాగున్నా.. శ్రీలీలకు తమిళనాట అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించనున్న చిత్రంలో శ్రీలీల కథానాయికగా ఎంపికైందనేది లేటెస్ట్ న్యూస్. ప్రస్తుతం తమిళ మీడియాలో ఈ వార్త బలంగానే వినిపిస్తున్నది. ఇక సినిమా విషయానికొస్తే.. 'ఏకె64' వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై టాలీవుడ్ అగ్ర నిర్మాత అనిల్ సుంకర నిర్మించనున్నారు. అనిరుధ్ సంగీత దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ ఈ నెలలోనే మొదలు కానున్నది. ఈ ఏడాది చివర్లో కానీ, సంక్రాంతి కానుకగా గానీ సినిమాను విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు.



# యువతకు మృణాల్ ఠాకూర్ లవ్ సలహా

## ప్రేమ విషయంలో యువత ఓపికగా ఉండాలన్న మృణాల్ ఠాకూర్

'సీతారామం', 'హాయ్ నాన్న' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, ప్రేమ విషయంలో నేటి యువతకు ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చారు. ప్రేమను కాపాడుకోవాలంటే ఓపిక చాలా అవసరమని, దానిపై సులభంగా నమ్మకం కోల్పోవద్దని ఆమె సూచించారు. ప్రస్తుతం తన కొత్త చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రేమలో ఓపిక తగ్గిపోతోంది. అందుకే చాలామంది ఒకరినొకరు తేలిగ్గా వదులుకుంటున్నారు. మా సినిమాలో పాత్రల మాదిరిగా పాతకాలపు మనస్తత్వం ఉంటే బాగుంటుంది. చిన్న గొడవ వస్తే చాలు, వెంటనే ఒకరినొకరు బ్లాక్ చేసేస్తున్నారు. మా దారులు వేరు, మేం ఒకరికొకరం సెట్ కాము అని తేలిగ్గా చెప్పేసి సంబంధాలను వదులుకుంటున్నారు" అని అన్నారు. "ప్రతి యువతీ యువకుడు ప్రేమను నమ్మాలని కోరుకుంటున్నాను. దయచేసి ప్రేమపై నమ్మకం వదులుకోవద్దు. అది చాలా అందమైన, అద్భుతమైన అనుభూతి. సరైన వ్యక్తి మీ జీవితంలోకి వస్తే, జీవితం సులభంగా మారుతుంది. అందుకే సరైన వ్యక్తి కోసం ఓపికగా ఎదురుచూడండి. అంతేకానీ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని యువతకు ఆమె సలహా ఇచ్చారు. ఇక 'దో దీవానే షెహర్ మే' చిత్రంలో మృణాల్‌తో పాటు సిద్ధాంత్ చతుర్వేది, సందీపా ధర్, ఆయేషా రజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజయ్ లీలా భన్సాలీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది.





# 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్

వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మిక-కృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.